క్లుప్తంగా

ఉచిత వైద్యం అభినందనీయం



మాట్లాడుతున్న ఏఎస్పీ సూర్యచంద్రరావు

ఏలూరు (టూటౌన్): పేదలకు ఉచిత వైద్యం అందించడం అభినందనీయమని అడిషనల్ ఎస్పీ ఎన్ సూర్యచంద్రరావు అన్నారు. స్థానిక ఆర్ఆర్‌పేటలోని శ్రీకృష్ణా ఆస్పత్రి ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. డాక్టర్ బి.కృష్ణ ప్రతి నెలా ఒకరోజు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం సంతోషకరమన్నారు. మహిళా డాక్టర్లు, నర్సులు, సిబ్బందికి ఆయన మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆస్పత్రి ఎండీ డాక్టర్ బి.కృష్ణ మాట్లాడుతూ తాను వైద్య వృత్తిలోకి వచ్చి 15 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గత 28 నెలలుగా పేదలకు ప్రతి నెలా మూడో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. శనివారం 193 మందికి వైద్య పరీక్షలు చేసి, అవసరమైన రక్త పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు కె.రవికిరణ్, దిలీప్, సిబ్బంది పాల్గొన్నారు.

12న కార్మికుల మహా ధర్నా

పెదవేగి : ఉపాధి హామీ పథకంలో 100 రోజుల పని పూర్తి చేసుకున్న గ్రామీణ పేదలకు అదనంగా పని దినాలు సమ్మర్ అలవెన్స్, పేస్లిప్‌లు, పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.రవి డిమాండ్ చేశారు. శనివారం పెదవేగి మండలం మండల పరిధిలోని అమ్మపాలెం గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలతో మాట్లాడారు. ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు రూ.25 లక్షల నగదు, రెండెకరాల భూమి ఇవ్వాలని కోరుతూ విజయవాడలో ఈనెల 12న నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని రవి కోరారు. సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, కూలీలు పాల్గొన్నారు.

కాల్వ గట్లపై తుప్పల తొలగింపు

దెందులూరు: సీతంపేట కాలువ గట్లపై ఉన్న పిచ్చి మొక్కలు, తుప్పల తొలగింపు ప్రక్రియ దెందులూరు సర్పంచ్ తోట ఏసమ్మ, కార్యదర్శి అనూష ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది శనివారం ప్రారంభించారు. దెందులూరు సైఫన్ నుంచి హైస్కూలు వంతెన వరకు కాలువ రెండు వైపులా గట్ల శుభ్రత రెండు మూడు రోజుల్లో పూర్తవుతుందని వారు తెలిపారు.

విద్యా సామగ్రి పంపిణీ

దెందులూరు: స్థానిక బాలసదనంలో విద్యార్థులకు తేజ అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ స్వరూపా రాణి ఆధ్వర్యంలో పుస్తకాలు, పండ్లు, కేకులు, పెన్సిళ్లు, పెన్నులు పంపిణీ చేశారు. కెథ్రడల్ డైరెక్టర్, ఫాదర్ ఐ.మైకేల్ మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యమన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



అన్ని రంగాల్లోనూ మనమే..

ఏలూరు (టూటౌన్): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నగరంలోని విద్యా సంస్థలు, కార్యాలయాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. దొండపాడు ఉమా ఎడ్యుకేషన్ – టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం, పరివర్తన్ బధిరుల పాఠశాల సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది జి.కోమలి, ఇ.కనకమహాలక్ష్మిలను సత్కరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచలకులు బి.రామ్‌కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐకరాజ్య సమితి 1975లో మార్చి 8న అధికారింగా గుర్తించిందని గుర్తుచేశారు. మహిళలు, బాలికల హక్కులను కాపాడేందుకు, వారికి మద్దతు కల్పించడమే లక్ష్యంగా మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారపాటి ప్రకాశ్‌రావు మాట్లాడుతూ లింగ సమానత్వాన్ని తెలియజేస్తూ మహిళలు వేడుక నిర్వహిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో సంస్థ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

హక్కులను కాపాడుకోవాలి

ప్రతి మహిళా తన హక్కులను కాపాడుకోవాలని సీపీఐ ఏలూరు ఏరియా కార్యవర్గ సభ్యురాలు మావూరి విజయ అన్నారు. ద్వారకానగర్, బీడీ కాలనీలో నిర్వహించిన మహిళా దినోత్సవాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆడపిల్లల విద్యను ప్రోత్సహించినప్పుడే ఆ కుటుంబం, సమాజం బాగుపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో వి.లక్ష్మి, అనిత, దేవకి సత్యవతి, భారతి, సుజాత, భవాని, ఆదిలక్ష్మి, కుమారి శిరీష, సోనియా తదితరులు పాల్గొన్నారు.



ఏలూరు నగర సమితి ఆధ్వర్యంలో..



దొండపాడు పరివర్తన్ బధిరుల పాఠశాలలో మహిళలను సత్కరించిన దృశ్యం



బీడీ కాలనీలో మహిళా దినోత్సవంలో పాల్గొన్న మహిళలు

సమాజ ప్రగతికి దిక్సూచి

సమాజ ప్రగతికి మహిళలే దిక్సూచి అని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు నగర అధ్యక్షుడు కొండేటి బేబి అన్నారు. ఒకటవ డివిజన్ లో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు నగర సమితి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మి ఇందిర అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బేబి మాట్లాడుతూ దశాబ్ద కాలం మహిళలు సాధించిన విజయాలు, హక్కులు, సమానత్వం, సాధికారత లక్ష్యంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. సమాజాభివృద్ధికి మహిళలు తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ సంధ్య, కాటూరి ప్రభావతి, కొల్లూరు సుధారాణి, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర సహాయ కార్యదర్శి ఉప్పులూరి లక్ష్మి, ఉప్పులూరి భవాని, ఏరియా సమితి సభ్యులు సోమిశెట్టి నాగలక్ష్మి, జానకి, శారద, పలువురు మహిళలు పాల్గొన్నారు.



ఆదిపరాశక్తిగా..

అన్ని రంగాల్లోనూ మనమే

ఏలూరు : స్థానిక సెయింట్ థెరిస్సా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులు ఆదిపరాశక్తి, ఝాన్సీ లక్ష్మీబాయి నుంచి నేటి తరం మహిళల వేషధారణలో అలరించారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను కళ్లకు కట్టినట్టు చూపించారు. కార్యక్రమానికి రిటైర్డ్ హెచ్‌వోడీ డి.బ్రహ్మేశ్వరి, యువజన సర్వీసు శాఖ సీఈఓ ప్రభాకర్, కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సి, అధ్యాపకులు పాల్గొన్నారు.



కూచిపూడి నృత్యం చేస్తున్న విద్యార్థిని



ఝాన్సీలక్ష్మీబాయిగా..



అమ్మలా..



విద్యాబుద్ధులు నేర్పుతూ..

టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తిచేయండి

ఏలూరు (టూటౌన్): ఏలూరు నగరంలో అసంపూర్తిగా ఉన్న దాదాపు 17 వేల టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి, లబ్ధిదారులకు అందజేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి డిమాండ్ చేశారు. సీపీఎం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సీపీఎం బృందం శనివారం కొత్తూరులోని అసంపూర్తి టిడ్కో ఇళ్లను సందర్శించింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ టిడ్కో ఇళ్లు కేటాయిస్తామని పదేళ్ల క్రితం ప్రజల నుంచి రూ.కోట్లు వసూలు చేశారని, బ్యాంకు లోన్లు నిమిత్తం ఒప్పందాలు కూడా చేశారని గుర్తుచేశారు. నేటికీ ఏ ఒక్కరికీ ఇల్లు కేటాయించలేదని తెలిపారు. మరో పక్కన బ్యాంక్ అధికారులు వడ్డీలు కట్టాలని లబ్ధిదారులకు నోటీసులు పంపిస్తూ ఒత్తిడి చేస్తున్నారని చెప్పారు. ఏప్రిల్ నెలాఖరులోగా టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయని పక్షంలో ఇళ్ల స్వాధీన ఉద్యమం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సీపీఎం నగర కార్యదర్శి డీఎన్‌వీడీ ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు కె.శ్రీనివాస్, కె.విజయలక్ష్మి, కె.లెనిన్, నగర నాయకులు వైఎస్ కనుకరావు, ఎం ఇస్సాక్, బి.సోమయ్య, ఎం సత్యనారాయణ, పి.ఆదిశేషు, తదితరులు పాల్గొన్నారు.



కొత్తూరు టిడ్కో ఇళ్ల వద్ద సీపీఎం నాయకులు

ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఎండగడదాం

కామవరపుకోట: కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక కార్యక్రమాలను ఎండగట్టాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు, చింతలపూడి నియోజకవర్గం ఇన్‌చార్జి కంభం విజయరాజు పార్టీ శ్రేణులకు సూచించారు. శనివారం ఏలూరులోని పార్టీ ప్రధాన కార్యాలయంలో మండల నేతలు డీఎన్నార్, విజయరాజులను కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా డీఎన్నార్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేస్తూ, అధికార పార్టీ చేసే ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి వారిని చైతన్యం చేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఆర్గనైజింగ్ రాయంకుల సత్యనారాయణ, వీరిశెట్టిగూడెం సర్పంచ్ దేవరపల్లి రామ్మోహనరావు, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు గుర్రాల రవికుమార్, చింతలపూడి నియోజకవర్గం ప్రచార కమిటీ కన్వీనర్ బాబురావు, దివ్యాంగుల కమిటీ చైర్మన్ చొక్కా నాగరాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ మెడికల్ కళాశాలపై నీలినీడలు

- నోటిఫికేషన్ ఇచ్చి ఏడాదైంది
- 9 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీ
- 108 పోస్టులు భర్తీలో తీవ్ర జాప్యం



ఏలూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీ భవనం (ఫైల్)

ఏలూరు టౌన్: వైఎస్సార్ సీపీ హయాంలో ఏలూరు జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశారు. ఆధునిక సౌకర్యాలతో భవన నిర్మాణాలు చేపట్టారు. 2023 సెప్టెంబర్ 2న మొదటి ఏడాది ఎంబీబీఎస్ తరగతులు, 2024 సెప్టెంబర్‌లో రెండో ఏడాది తరగతులు ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ మెడికల్ కళాశాలపై నీలినీడలు అలముకున్నాయి. శాశ్వత భవనాల నిర్మాణం నత్తనడకన సాగుతోంది. మెడికల్ కాలేజీకి అనుబంధంగా బోధనాసుపత్రి, నర్సింగ్ కాలేజీకి సంబంధించి వివిధ కేటగిరీల్లో పోస్టులు ఖాళీ ఉన్నాయి. కాలేజీ నిర్వహణను ప్రభుత్వం గాలికి వదిలేయటంతో పోస్టుల భర్తీలో తీవ్ర జాప్యం నెలకొంది.

సిబ్బంది కొరత

ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆయా కేటగిరీల్లో ప్రొఫెసర్లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పారా మెడికల్, మినిస్టీరియల్ సిబ్బంది, అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బంది ఇలా సుమారు 150 మందికి పైగా పనిచేస్తున్నారు. వీరందరికీ జీతభత్యాలు, ఇతర రికార్డులు నిర్వహణ, ఇతరత్రా పనులు చేసేందుకు కేవలం నలుగురు సిబ్బందే ఉన్నారు. 300 మంది మొదటి, ద్వితీయ సంవత్సరం వైద్య విద్యార్థులకు సంబంధించి ఫీజుల చెల్లింపులు, ఇతరత్రా రికార్డుల పని చేసేందుకు ఒక సిబ్బంది, వైద్య కళాశాల నిర్వహణ, ఆదాయ, వ్యయాలు, జీతభత్యాలకు సంబంధించి ఇద్దరు సీనియర్ అసిస్టెంట్ పనిచేస్తున్నారు. వీరికి ఒక సిబ్బంది సహాయకుడిగా ఉన్నారు. ఇందులో ఒక సీనియర్ అసిస్టెంట్ ఈనెలాఖరు నాటికి పదవీ విరమణ చేయనున్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి వైద్య కళాశాలలో వివిధ విభాగాలకు ఒక్కో జూనియర్ అసిస్టెంట్ పోస్టు భర్తీ చేయాల్సింది. ఇలా సుమారు 9 మంది జూనియర్ అసిస్టెంట్ల పోస్టులు భర్తీ చేయాలి.

ఎన్నికల ఎఫెక్ట్

ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాల, బోధనాసుపత్రి, నర్సింగ్ కళాశాలల్లో వివిధ పోస్టుల భర్తీకి అధికారులు చర్యలు చేపట్టారు. 2023 నవంబర్ 24న ఆయా విభాగాల్లో 108 పోస్టుల భర్తీకి అప్పట్లో నోటిఫికేషన్ ఇచ్చారు. అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరణ అనంతరం ఎన్నికల నోటిఫికేషన్ రావటం, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో అర్ధాంతరంగా నిలిచిపోయాయి. కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు కావస్తున్నా, నేటికీ పోస్టుల భర్తీపై చర్యలు చేపట్టలేదనే అభిప్రాయం ఉంది. ఏలూరు వైద్య కళాశాలలో 17, బోధనాసుపత్రిలో 81, నర్సింగ్ కళాశాలలో 10 పోస్టులు భర్తీ చేయాల్సింది. అప్పటి నోటిఫికేషన్‌కు సంబంధించి ఇటీవల తాత్కాలిక మెరిట్ లిస్టును ప్రకటించారు. జిల్లా ఎంపిక కమిటీ పోస్టుల భర్తీ చేయాల్సింది. దీనిపై అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకున్నారనేది ప్రశ్నార్థకంగా మారింది.

పోస్టులు భర్తీ చేయాలి



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు కావస్తున్నా నేటికీ పాలనపై పూర్తిస్థాయిలో శ్రద్ధ పెట్టడం లేదు. ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాలను వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసింది. కనీసం వైద్య కళాశాల, జీజీహెచ్, నర్సింగ్ కాలేజీలో ఖాళీ పోస్టుల భర్తీపై నిర్లక్ష్యం నెలకొంది. ఈ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

– తులసీవర్మ, వైఎస్సార్‌సీపీ సీనియర్ మహిళా నేత, ఏలూరు

మహిళా సాధికారతకు జగన్ ఎనలేని కృషి

ద్వారకాతిరుమల: మహిళా సాధికారత కోసం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎనలేని కృషి చేశారని మాజీ హోం మంత్రి తానేటి వనిత అన్నారు. దేవరపల్లి మండలం యర్నగూడెంలోని పార్టీ కార్యాలయం వద్ద శనివారం గోపాలపురం నియోజకవర్గ స్థాయిలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోను రాణించాలని జగన్ ఆశించారన్నారు. అందులో భాగంగానే వైఎస్సార్ సీపీ పాలనలో దాదాపు అన్ని పథకాలను మహిళలకే అందించారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో మహిళలకు ఎన్నో హామీలు ఇచ్చిందని, అందులో ఏ ఒక్కటైనా అమలు చేసిందా అని ప్రశ్నించారు. ఇది మహిళలను దగా చేయడం కాదా అని అన్నారు. కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దాకారపు బంగారమ్మ, ద్వారకాతిరుమల, నల్లజర్ల, దేవరపల్లి, గోపాలపురం మండలాల పార్టీ కన్వీనర్లు, నేతలు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న మాజీ హోం మంత్రి వనిత

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	16	అరటి కాయ (1)	06–08
వంకాయలు (గులాబీ)	30	చిక్కుడు కాయలు	76
వంకాయలు (కాంతులు)	40	బీన్స్ చిక్కుడు	88
వంకాయలు (తెలుపు)	34	చామదుంపలు	44
బెండకాయలు	40	ములక్కాడలు	10, 15
పచ్చిమిర్చి	24	కంద	72
కాకర కాయలు	36	బీట్‌రూట్	30
బీరకాయలు (పందిరి)	44	కీరా దోస	40
కాలీఫ్లవర్	--	ఫ్రెంచ్‌బీన్స్	60
క్యాబేజీ	16	అల్లం	60
క్యారెట్	30	కొత్తిమీర (కట్ట)	20
దొండకాయలు	40	పాలకూర	10
బంగాళదుంపలు	26	చుక్కకూర	10
ఉల్లిపాయలు	40	తోటకూర	10–12
గోరుచిక్కుడు	44	గోంగూర	07–10
దోసకాయలు	30	పుదీనా	05
అనబకాయ (1)	20	క్యాప్సికమ్	52
పొట్లకాయ(1)	20–25	చిలకడదుంప	40

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ (ఇంద్ర)	21.00	14
ఏలూరు – జీడిమెట్ల వయా ఖమ్మం (ఇంద్ర)	20.15	23
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	01
ఏలూరు – తిరుపతి(ఇంద్ర)	19.00	35

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్‌ఈఎల్	21.45	4820	07
ఏలూరు –బీహెచ్‌ఈఎల్	21.15	4822	09
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	18
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	06
ఏలూరు –జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	14
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	20.30	4800	15
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	17
ఏలూరు –ఈసీఐఎల్	22.30	4814	04
ఏలూరు – తిరుపతి	16.0	4830	17

కేసుల పరిష్కారానికి లోక్‌అదాలత్ వేదిక

చింతలపూడి: పెండింగ్ కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ చక్కటి వేదిక జూనియర్ సివిల్ జడ్జి సీహెచ్ మధుబాబు సూచించారు. స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం జరిగిన మెగా లోక్ అదాలత్‌లో 180 కేసులు పరిష్కారం అయినట్లు కోర్టు వర్గాలు తెలిపాయి. క్రిమినల్ కేసులు, సివిల్, బ్యాంక్ రికవరీ, చెక్ బౌన్స్, బీఎస్ఎన్ఎల్ రికవరీ, కుటుంబ తగాదా, మనోవర్తి ,ప్రామిసరీ నోట్ కేసులు పరిష్కారం చేసినట్లు తెలిపారు.వా టిలో ఎక్సైజ్ కేసులు, ఇతర కేసుల నిమిత్తం మొత్తం రూ.43,80,580 రికవరీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జడ్జి మధుబాబు మాట్లాడుతూ కేసులు రాజీ చేసుకునే వారు నిత్యం జరిగే ప్రీ లోక్ అదాలత్ సిట్టింగ్స్‌కి హాజరై కేసులు రాజీ చేసుకోవడం ద్వారా విలువైన సమయం, డబ్బు ఆదా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి నాగేశ్వరరావు, ఏపీపీ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌లో 384 కేసుల పరిష్కారం

జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం న్యాయస్థానాల ప్రాంగణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జడ్జి సీహెచ్ కిషోర్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. జాతీయ లోక్ అదాలత్‌లో ఐపీసీ కేసులు 49, ఎక్సైజ్ కేసులు 109, సివిల్ కేసులు 6, చెక్‌బౌన్స్ 3, మనోవర్తి 5, డొమెస్టిక్ వైలెన్స్ కేసులు 3, బెంచ్ కోర్టు 195 కేసులు, ఎస్టీసీ కేసులు 1, బీఎస్ఎన్ఎల్ 2, బ్యాంకు రికవరీ కేసులు 12 మొత్తం 384 కేసులు రాజీ అయినట్లు కిషోర్ కుమార్ తెలిపారు. ఏపీపీ శ్యామల, కోర్టు, పోలీస్ సిబ్బంది, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.



లోక్ అదాలత్‌లో పరిష్కరించిన కేసు పత్రాలను అందచేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్ మధు బాబు

రేపటి నుంచి సరమ్మ పేరంటాల ఉత్సవాలు

లింగపాలెం: లింగపాలెం గ్రామదేవత సరమ్మ పేరంటాల ఉత్సవాలు ఈనెల 9 నుంచి 21వ తేదీ వరకు వైభవంగా జరగనున్నాయి. 13వతేదీ మధ్యాహ్నం అగ్నిగుండ ప్రవేశం, 21న అన్న సమారాధన ఉంటుంది. 11 రోజులు పాటుజరిగే ఈ ఉత్సవాలకు స్థానికులతో పాటు ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలిరానున్నారు.